క్లుప్తంగా

ఓటే వజ్రాయుధం



లింగాలపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ఎచ్చెర్ల: ప్రతిఒక్కరూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని, ఓటు వజ్రాయుధమని వెలుగు ఏపీఎం రామ్మూర్తి అన్నారు. కుప్పిలి, బుడగట్లపాలెం, పొన్నాడ, బింగుపేట గ్రామాల్లో వెలుగు, సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు, ఎస్‌హెచ్‌జీ సంఘాల సభ్యులతో కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించారు. మన ఓటు–మన హక్కు అని, ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధమన్నారు. ఓటు ఎన్రోల్‌మెంట్, ఓటువేసే విధానం గురించి వివరించారు. వెలుగు సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ..



లక్ష్మణరావురెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నాయని లక్ష్మణరావురెడ్డి కుమారుడు హేమంత్‌రెడ్డి ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. లక్ష్మణరావురెడ్డి కుటుంబాన్ని బుధవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల బూత్ కన్వీనర్ అబోతుల జగన్నాథం, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు, మాజీ సర్పంచ్‌లు నాయని సింహాచలం, మహదాస్యం నారాయణరావు ఉన్నారు.

నేడు రంగనాథస్వామి ఆలయ పునః ప్రతిష్ట



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలోని రంగనాథస్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవాలు గత 31వ తేదీ నుంచి కొనసాగుతున్నాయి. ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నారు. ఆలయ నిర్మాణానికి రూ.30 లక్షలు విరాళం ప్రకటించిన త్రిదండి చినజియర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రతిష్ట జరగనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పూజా కార్యక్రమాలను రంగనాథస్వామి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు పైడి రంగనాథం, కోశాధికారి సూర శ్యామలరావు, సెక్రటరీ పైడి రామన్న, జాయింట్ సెక్రటరీ పైడి నాగేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రణస్థలం: పాఠశాల నాయకత్వం–సామాజిక బాధ్యత అనే అంశంపై నిర్వహించిన మండల స్థాయి ఉపన్యాసం పోటీల్లో ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ త్రినాధరావు బుధవారం తెలిపారు. మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో మండల స్థాయి ప్రేరణ ఉత్సవంలో చక్కగా ఉపన్యాసించిన ఎల్.రోషన్ సాయి (ఐరిస్ స్కూల్), ఎస్.హేమని (లంకపేట హైస్కూల్) విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారన్నారు. వీరికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రాజశేఖర్, సీఆర్పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ పునః ప్రతిష్ట



పూజలు జరుగుతున్న దృశ్యం

గార: కె.మత్స్యలేశం (పోర్టు కళింగపట్నం) పంచాయతీ చిన్న మత్స్యలేశంలో నిర్మించిన దాసాంజనేయస్వామి ఆలయ పునః ప్రతిష్టా మహోత్సవం బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. కెప్టెన్ మైలపిల్లి జనార్దన్ సోదరులు, గ్రామస్తులు విశేష పూజల్లో పాల్గొన్నారు. అరసవల్లి సూర్యదేవాలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశన, కలాప కర్షణ, అంకురారోపణ వంటివి నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు తిరువీధి మహోత్సవం జరిగింది.

పింఛన్ కోసం పడిగాపులు



శ్రీకాకుళం నగరంలోని పుణ్యపు వీధి సచివాలయంలో వద్ద పింఛన్ కోసం వేచి ఉన్న వృద్ధులు



శ్రీకాకుళంలోని మండల వీధి సచివాలయం గేటు వద్ద వృద్ధురాలు



శ్రీకాకుళంలోని గుంటి వీధి సచివాలయం వద్ద వేచి ఉన్న దివ్యాంగుడు



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట సచివాలయం వద్ద వేచి ఉన్న వృద్ధులు



గార: బందరువానిపేట సచివాలయం వద్ద క్యూలో ఉన్న పింఛన్‌దారులు



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట సచివాలయంలో వేచి ఉన్న పింఛన్‌దారులు



జి.సిగడాం: సీతంపేట సచివాలయం వద్ద పింఛన్‌దారులు

ప్రతినెలా ఒకటో తేదీ తెల్లవారుజామునే వలంటీర్ వచ్చి.. తలుపుతట్టి చేతికి అందించిన పింఛన్ కోసం ఈ నెలలో లబ్ధిదారులు నిరీక్షించాల్సి వచ్చింది. టీడీపీ నాయకుల తీరుతో ఈసారి సచివాలయాలకు వెళ్లి పింఛన్లు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది. దీంతో మండుటెండలో అష్టకష్టాలుపడుతూ వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు బుధవారం సచివాలయబాట పట్టారు. అక్కడ పింఛన్ డబ్బుల కోసం నిరీక్షించాల్సి వచ్చింది. ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి పింఛన్ మొత్తాన్ని చేతికి అందించే సేవలను అందించేవారు. చంద్రబాబు నిర్వాకంతోనే ఈ కష్టాలు వచ్చాయన్నారు. పింఛన్‌దారుల కోసం షామియానాలు, మంచినీటి సౌకర్యాన్ని ప్రభుత్వ అధికారులు కల్పించారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు కీలకం

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థుల్లో నైపుణ్యాలు కీలకమని ఎచ్చెర్ల శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమణమూర్తి నాయుడు అన్నారు. కళాశాలలో రెండు రోజులు నిర్వహించనున్న కన్వర్జ్ 2 కే 24ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఫ్లెక్సీలు ప్రదర్శించారు. అనంతరం సాంకేతి అంశాల్లో పోటీలు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ల ప్రదర్శన నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సాంకేతిక అంశాల్లో పట్టు సాధించాలన్నారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ ఇప్పిలి కిశోర్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతం కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. మేనేజ్‌మెంట్ సభ్యులు బెండి రఘు కార్తీక్ మాట్లాడుతూ ఇప్పిలి శంకరరావు, సాధామణి పేరుపై విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. కన్వర్జ్ కన్వీనర్‌లు సనపల భాస్కర్, పీఎస్ఎస్ఎం రాజు పాల్గొన్నారు.



కన్వర్జ్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

• ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం రూరల్: ప్రచారంలో రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వృద్ధురాలితో మాట్లాడుతున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: పేదలకు.. పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు పిలుపు నిచ్చారు. సింగుపురం గ్రామంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినెల ఒకటో తేదీ వేకువజామునే ఇంటికి వచ్చి పింఛన్ అందించిన అందించిన వలంటీర్లపై ఎల్లో మీడియా, చంద్రబాబు కలిసి ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో వలంటీర్లను పింఛన్ల పంపిణీ బాధ్యత నుంచి తప్పించారని.. అవ్వాతాతల ఉసురు వారికి తగులుతోందన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మీకు మంచి జరిగి ఉంటే ఓటేయ్యాలని అడిగే ధమ్ము.. ధైర్యం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. నగరంలోని బాదుర్లపేట, వాంబేకాలనీల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డ్యాన్స్ స్కూల్ ప్రారంభం



డ్యాన్స్ విద్యార్థులతో మంత్రి ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని పెదపాడు ఆదిత్యనగర్ కాలనీలో మెహర్ నృత్య కళానికేతన్ డ్యాన్స్ స్కూల్‌ను రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నృత్య శిక్షణతో విద్యార్థులకు క్రమ శిక్షణ అలవడుతోందన్నారు. కార్యక్రమంలో మాస్టర్ మోహన్ ప్రభాకర్ ఉన్నారు.

ఘనంగా యూకేజీ విద్యార్థుల స్నాతకోత్సవం



బాలలతో పాఠశాల ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలోని వాడాడలో ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో యూకేజీ విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. యూకేజీ నుంచి ఒకోట తరగతిలో అడుగు పెట్టేందుకు అర్హత సాధించారు. ప్రీ ప్రైమరీ స్కూల్ నుంచి ప్రైమరీ స్కూల్‌లో అడుగు పెట్టనున్న విద్యార్థులకు ఆ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ముద్దాడ సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ అర్జున్ చక్రవర్తి అభినందించి, పట్టాలు ప్రదానం చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: తమ్మినాయుడుపేటలో టీడీపీకి చెందిన 25 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో బుధవారం చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు సమక్షంలో గుంట అప్పలసూరి, పైల చిరంజీవితోపాటు పలువురు చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి నాయకులు ఆహ్వానించారు. స్థానిక నాయకులు పంచాది నరసింహమూర్తి, వావిలపల్లి రామారావు, గురుగుబెల్లి దివాకర్, సనపల సూరిబాబు, గురుగుబెల్లి రామచంద్రరావు, యండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయి సందేశకులు అనిల్‌కుమార్ మృతికి సంతాపం



జిల్లాలో పర్యటించిన సందర్భంగా సాయి సాధకులతో అనిల్‌కుమార్ (ఫైల్)

శ్రీకాకుళం కల్చరల్: సత్యసాయి బాబా అంతరంగీకులు, సందేశకులు ప్రొఫెసర్ కామరాజు అనిల్‌కుమార్ మృతిపై సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు, జిల్లాలోని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు వై.లింగరాజు తమ సంతాపాన్ని ప్రకటించారు. అనిల్‌కుమార్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో సత్యసాయి సేవా సంస్థలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి సత్యసాయి దివ్య సందేశాన్ని ప్రచారం చేశారని గుర్తు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో 2013లో పర్యటించి ఇక్కడి సత్యసాయి సేవకులకు, సేవాదళ్ సభ్యులకు మంచి సందేశాలను అందించారని గుర్తు చేసుకున్నారు. జిల్లా జోనల్, సమితి, భజన మండలి పదాధికారులు, సత్యసాయి సేవాసంస్థల సభ్యులు తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

‘చంద్రబాబు నిర్ణయం తర్వాత కార్యాచరణ’

శ్రీకాకుళం: శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి విషయంలో చంద్రబాబు తన నిర్ణయం ప్రకటించిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ కోసం ఆలోచిస్తామని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి చెప్పారు. బుధవారం వారు తమ స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చంద్రబాబును కలసి నియోజకవర్గ పరిస్థితిని వివరించామని, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. నాలుగు రోజుల్లో తన నిర్ణయం ప్రకటిస్తామని.. అప్పటి వరకూ వేచి చూడాలని కోరారన్నారు. చంద్రబాబుపై తమకు నమ్మకం ఉందని, న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. క్యాడర్ సంయమనం పాటించి అధినేత నిర్ణయం కోసం వేచి చూడాలని సూచించారు.

ప్రగతి పథంలో నగరం



కొత్తపేట రోడ్డు

• రూ.4.5 కోట్లతో కలెక్టరేట్ పరిసరాల అభివృద్ధి

శ్రీకాకుళం: శ్రీకాకుళం నగరం ప్రగతిబాటలో పయనిస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాలతో రోడ్లు, పార్కులను అభివృద్ధి చేశారు. పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం, కలెక్టర్ బంగ్లా, 80 అడుగుల రోడ్డు, కొత్తపేట ప్రాంతాల గడచిన ఐదేళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందాయి. రోడ్లు, కాలువలు, పార్క్‌లు, విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.4.5 కోట్లు నిధులు ఖర్చు చేశారు. కొత్తపేటలో సీసీ రోడ్డు, పార్క్ నిర్మాణానికి రూ.1.41 కోట్లు ఖర్చు చేశారు. ఈ సీసీ రోడ్డుకు రెండు వైపులా సాయంత్రం సమయంలో ప్రజలు సేదతీరేందుకు కూర్చునేందుకు వీలుగా బెంచీలను ఏర్పాటు చేయటంతో పాటు పార్క్‌లో ఏర్పాటు చేసిన రంగు రంగుల విద్యుత్ దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 80 అడుగుల రోడ్డును వాంబే కాలనీ నుంచి మిల్లు జంక్షన్ వరకు రూ.1.82 కోట్లుతో అభివృద్ధి చేశారు. కలెక్టర్ బంగ్లా రోడ్డుగా పిలవబడే కలెక్టర్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు ఉన్న రోడ్డు అభివృద్ధికి రూ.1.02 కోట్లను ఖర్చు చేశారు. నగర సుందరీకరణలో భాగంగా సెంటర్ లైటింగ్ సంభాలకు రంగు రంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయగా పొన్నాడ వంతెన, 80 అడుగుల రోడ్డు నుంచి మహిళా కాలేజీ రోడ్డులోను రంగు రంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయటంతో ఆ ప్రాంతం సుందరంగా మారింది. ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయటంతో ఆయా ప్రాంతాల ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారు.



ఉమెన్స్ కాలేజీ రోడ్డులో రంగుల విద్యుత్ దీపాలు



కొత్తపేట పార్క్



80 అడుగుల రోడ్డులో తారు రోడ్డు ఏర్పాటు



కలెక్టర్ బంగ్లా రోడ్డు

అయ్యప్పస్వామికి విశేష పూజలు



బలగలో పూజలందుకున్న స్వామివారు



పాతశ్రీకాకుళంలో అయ్యప్పస్వామికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా స్వామికి క్షీరాభిషేకాలు జరిగాయి. అర్చకులు దేవరకొండ శంకరనారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వామికి పంచామృతాభిషేకాల అనంతరం ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే పాతశ్రీకాకుళంలోని ధర్మశాస్తా దేవాలయంలో అయ్యప్పస్వామి ఆలయంలో స్వామికి అభిషేకాలు చేశారు.

విజయగణపతికి అష్టోత్తర శత దీపారాధన

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక పాలకొండ రోడ్డులోని విజయగణపతి దేవాలయంలో స్వామికి అష్టోత్తర శత దీపారాధనలు బుధవారం జరిగాయి. ఆలయఅర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారి అష్టోత్తర శత దీపారాధనలు జరిగాయి. భక్తులు పాల్గొన్నారు.